ఒక పట్టణములో ఒక శెట్టికి ఇద్దరు కుమాళ్లు (116. 377.). ఒకనాడు వారిద్దరున్ను కూడి, ఒక కోమటి ఇంటికి వెళ్లిరి. ఆ కాలములో ఆ ఇంటివారు తలుపులు తెరిచి (202), యెక్కడికో పోయి ఉండిరి (302, (2.) 447.). అప్పుడు పెద్దవాడు ఇంట్లో యెవరున్ను లేనిది చూచి (219, 544.), తాము వచ్చిన కార్యము ఇంటివారికి తెలియ చేయడానకు (525. 476.) చిన్నవాణ్ని అక్కడ ఉంచి, తాను వెళ్లిపోయెను (323.). అంతట చిన్నవాడు కొంత సేపు ఉండి (375.), ఇంటివారు యెవరున్ను రాకపోవడమువల్ల (470.) ఆ ఇంట్లో దండెముమీద ఆరవేసి ఉన్న (*a*) బట్టలలో ఒక బట్ట దొంగిలించుకొని, చంకపెట్టుకొని పోయెను. (473.) అది చూచి, తల్లిదండ్రులు వాణ్ని శిక్షించక, (104), వాడు చేసినదానికి సమ్మతించి, చాలా సంతోషించిరి తరువాత మరి కొన్నాళ్లకు (*b*) ఆ చిన్నవాడు దొంగతనమువల్ల వచ్చే హాని తెలియక (535), ఒకనాడు భాగ్యవంతుల ఇంటికి పోయి, రాత్రివేళ కన్నము వేసి (*c*), చాలా సొమ్ము దొంగిలించెను. అప్పుడు ఇంటివారు వాణ్ని చూచి, పట్టుకొని, సర్కారువారి వశముచేసిరి (*d*). వారు విచారణ చేసి, పదిహేను సంవత్సర-

ములు సంకెళ్లు వేసి, మట్టి మోయించిరి (*e*). ఆ చిన్నవాని తల్లిదం-డ్రులు అది చూచి, చాలా వ్యసనపడిరి గనుక, పిల్లకాయలు చేసిన దొంగతనమునకు తల్లిదండ్రులు సంతోషించకుండా (538. 505.), వారిని శిక్షించి, చిన్నప్పటినుంచే మంచి మార్గములో నడిపించ-వలెను. (454.).

NOTES (*a*) అరవేసి+ఉన్న is an idiom, equivalent to అరవేయబడి+ఉన్న *which had been put to dry.* అరవేయబడిన would mean—*which were put to dry.* (అరుట *to dry* V. N. అర+వేయుట *to put to dry.*) 477 (*b*) కొన్ని+నాళ్లకు from నాడు *a day* (128 *b*.). (*c*) ***Having dug a hole through the wall.*** The walls of houses being usually of mud, thieves dig a hole through them. (*d*) వశముచేయుట ***to put into a person's charge, to hand over to.*** (*e*) ***Caused him to carry soil***, i. e. ***put him to hard labour.***

## EXERCISE XXXIX

ఒక చాకలివాడు చుట్టుపట్ల ఉండే ఊళ్లలోని మురికి గుడ్డలు అన్నీ చలవ చేయడానకు అడిగి, పుచ్చుకొని (537. 527. 149), ఒక బలిసిన గాడిదెమీద వేసి (538. 514.), ఇంటికి తీసుకొని పోయి, బాగా ఉతికి, చలవ చేసి (494), మడతలు పెట్టి, తిరిగీ ఆ గాడిదె-మీదనే వేసి, తీసుకొని పోయి, యెవరి గుడ్డలు వారికి ఇస్తూ ఉండెను (196. 448.). ఈలాగు ముసలితనమందున్ను ఆ గాడిదె, యజమానునియందు చాలా విశ్వాసము కలిగి (502.), వాని పనికి యే ఆటంకమున్ను లేకుండా జరుపుతూ వచ్చెను (219. 505. 500.). అంతట ఒకనాడు ఆ గాడిదె ముసలితనముచేత తన దేహములో శక్తి లేక పోవడమువల్ల వణుకుతూ నడిచెను (470). అది చూచి, ఆ చాకలివాడు ఇన్నాళ్లు (*a*) తోలకుండానే మోసినదాన్ని కొంచె-మయినా విచారించక (505. 542. 219.), కృతఘ్నుడయి (319.), ఆ గాడిదెను కర్రతో బలే దెబ్బ కొట్టెను. చిరకాలము నమ్మకముగా కొలిచిన సేవకుణ్ని ఇంత చిన్న తప్పుకు ఆలాగు కొట్టడము మంచిది కాదు (538. 483. 385.) గనుక, వాణ్ని లోకులందరు (*b*) నిందించిరి కాబట్టి, మంచి వివేకము గల ప్రభువును కొలవవలసినదే

(166. 454.) గాని, ఈ చాకలవానివలె వివేకహీనులయిన ప్రభువు-
లను కొలవరాదు. (*c*) (154. 158. 456.)

NOTES (*a*) ఇన్ని+నాళ్లు from నాడు *a day*. (*b*) లోకులు+అందరు. (*c*) వివేకము *prudence*+హీనుడు *destitute of*. 884.

## EXERCISE XL

ఇ. ఈ దేశములో బ్రాహ్మణులకు అగ్రహారములున్ను మాన్యము-
లున్ను ఉన్నవి గదా! అవి వారికి యెవరు ఇచ్చినవి? 684. 550.

హి. కొందరికి పాదుషాలు ఇచ్చినవి. మరి కొందరికి జమీందా-
రులు ఇచ్చినవి. 550. (*Or* ఇచ్చినారు.)

ఇ. ఈ భూములు ఇవ్వడములో సర్వదుంబాలాగా ఇచ్చినారా?
కట్టుబడిగా ఇచ్చినారా? 472.

హి. కొందరికి సర్వదుంబాలాగానున్ను, కొందరికి కట్టుబడిగానున్ను.
వారి వారికి ప్రాప్తము యేలాగో, ఆలాగే దొరికినవి. 199.
553. 560. (ఇచ్చినారు is understood.)

ఇ. జమీందారులకు ఈ తాలూకాలు యెవరు ఇచ్చినారు?

హి. వారికి కూడా పాదుషాలు ఇచ్చినవేనండి. (*a*) 550.

ఇ. పూర్వము జమీందారులు కూడా నబాబుకు శిస్తు చెల్లించే-
వారా? 547.

హి. కొందరు చెల్లించడము కద్దు. కొందరు చెల్లించక పోవడము
కద్దు. 433.

ఇ. కొందరు చెల్లించక పోవడము యెందుచేత? 350, *Note*.

హి. పాదుషాలకు కొందరియందు ఆలాగు అనుగ్రహము కలిగి-
నది. 429.

ఇ. అయితే ఇప్పుడు వారందరు సర్కారువారికి శిస్తు చెల్లిస్తున్నారా?

హి. పూర్వము యెవరు చెల్లించలేదో, వారు ఇప్పుడున్ను చెల్లించ-
డము లేదండి. 553. 557. 360.

ఇ. నబాబు గాని, జమీందారులు గాని, బ్రాహ్మణులకు అగ్రహార-
ములు మొదలయిన భూములు యెందుకు ఇచ్చినారు? 154.

హి. పండితులచేత ప్రసంగము చేయించి, వారి వారి పాండిత్యమును
పట్టి, ఇచ్చినారు. 334. 199.

ఇ. నబాబు ఇప్పుడు కూడా యెవరికయినా ఇవ్వడము కద్దా? 433.

హి. నబాబు సంగతి తెలియదు గాని, ఆయన దివాను ఇస్తాడండి.

ఇ. ఆయన ఇచ్చేది నబాబుకు తెలియచేసియా? తెలియచేయకనా?

హి. యేమో. (*c*) ఆ సంగతి నాకు తెలియదండి. 304. [(*b*) 544.

NOTES (*a*) ఇచ్చినవే+అండి. 304, న is inserted for euphony. (*b*) Past verbal participles with యా and నా to denote a question. (*c*) See note on exercise xviii.

## EXERCISE XLI

THE eight following exercises should be read, whilst learning chapter xv of the Grammar upon ADVERBIAL SENTENCES. Before commencing them, the student should read to the end of para 606 of the Grammar.

ఒక వర్తకుడు తాను ఉన్న ఊళ్లో (*a*) వ్యాపారము జరగక, మరియొక ఊరికి వెళ్లెను (376. 502.). అప్పుడు మార్గములో ఒక కోనేటి గట్టున చెట్టుకింద పడి ఉన్న ఒక మూట చూచి, దాన్ని విప్పి, చూడగా (599. (2) (*i*)), అందులో ఇన్నూరు వరహాలు గల ఒక సంచిన్ని కొన్ని బట్టలున్ను ఉండెను (232. 166.). వాటిని తీసుకొని, మళ్లీ బయలుదేరి, తాను వర్తకము చేయబోయే గ్రామములోకి వెళ్లి, ఈ సంగతి ఆ ఊరివారికి తెలియచేయగానే (599. (*i*) (*b*)), సొమ్ముకా-మందువచ్చి, ఫలాని ఊరిలోనుంచి వస్తూ ఉండగా (599. (*i*) (*c*)), మార్గములో గుంట గట్టున తాను అది మరచిపోయి వచ్చిన సంగతి (531) అతనికి వివరముగా తెలియచేసి, రుజువు పరచగా (599. (2) (*i*)), ఆ మూట వానికి ఇచ్చివేసెను (339.). తరువాత ఆ సొమ్ముకామందు ఆ మూటలో ఉన్న వరహాల సంచి విప్పి (376), ఆ ఉపకారికి ఇరు-వయి వరహాలు ఇవ్వ బోగా (599. (2) (*i*)), అతడు దాన్ని పుచ్చు-

కోవడమునకు సమ్మతించలేదు గనుక (476.), పది వరహాలు ఇవ్వ-బోయెను. దానికిన్ని అతడు అంగీకరించక పోవడమువల్ల (218. 475). అతడు ఆ మూట కింద పడవేసి, కఠినమైన మాటలాడగా (*b*) (599 (2) (*i*)), ఆ పది వరహాలు తీసుకొని, బీదలకు పంచిపెట్టెను గనుక, ఉపకారము చేసినవారికి ప్రత్యుపకారము (*c*) చేయడమునకు ప్రయత్నము చేయవలెను. (540. 476. 454.)

NOTES (*a*) *Or* ఊరిలో. (*b*) మాటలు + ఆడగా (*c*) ప్రత్యుపకారము = ప్రతి a Sanskrit prefix meaning *return* and ఉపకారము. 696.

## EXERCISE XLII

ఒకానొక కాలమందు ఒక రాజు పరుండే పరుపునందు ఒక పేను చేరి (535.), ఆ పరుపులోనే ఒక వైపున యెవరికిన్ని తెలియకుండా దాగి ఉండి (505. 494.), రాత్రిలో రాజు వచ్చి పండుకొని నిద్ర-పొయ్యేదాకా (599. (2), (*v*) (*d*)), కనిపెట్టి ఉండి, ఆయన నిద్రపోయిన తరువాత (599. (*i*) (*d*)), రాజును మెల్లిగా కరిచి, తనకు కావలసినంత-మట్టుకు నెత్తురు పీల్చుకొని (435. 437. 599. (2) (*v*) (*c*)), కడుపు నిండిన తరువాత (599 (*i*) (*d*)), పరుపులోనే ఒక పక్కను సుఖముగా వాసము చేస్తూ ఉండెను (448.). ఈలాగు ఉండగా (599. (2) (*ii*)), ఒక నాడు ఆ పేనువద్దికి ఒక నల్లి వచ్చి (324.), దానితో స్నేహము చేసి, తాను కూడా ఈ పరుపులో ఉండడానకు వేడుకోగా (476. 599. (2) (*i*)), అది ఆ మాటకు ఒప్పుకొనెను కాబట్టి, ఆ నల్లి కూడా ఆ పరుపులో ఒక వైపున ఉండి, నాటి రాత్రి రాజు వచ్చి పండుకొని నిద్రపోకమునుపే, (599. (*i*) (*a*)), ఆయన దేహము మెల్లిగా కరిచి, నెత్తురు తాగ నారంభించెను (478.), అప్పుడు అతడు మేలు కొని ఉండెను కాబట్టి, తక్షణమే లేచి, దీపము తెప్పించి, చూచే-లోగా (599. (2) (*v*) (*b*)), ఆ నల్లి పరుపు కింద ఉన్న మంచపు సందు-లలో యెక్కడనో దూరి, మాయమయిపోయెను. (*a*) (154. 302. 319.). తరువాత రాజు దీపము పయికి యెత్తి, పరుపు అంతా వెతి-

కించే ఈలోగా (599. (2) (*i*) (*b*)), ఆ పేను అవతలికి పారిపోక, అతడు నాలుగు పక్కల వెతికి (110.), చూచేపర్యంతమున్ను (599 (*i*) (*a*)), ఆ పరుపులోనే కరుచుకొని ఉండి, తీరా తనవద్దికి దీపము తెచ్చిన వెంటనే (599. (*i*) (*b*)), పారిపో నారంభించెను గనుక, అతడు దాన్ని పట్టుకొని చంపివేసెను (339). నల్లి తన జాగ్రతవల్ల రాజును కరిచి, దీపము తేకమునుపే (599. (*i*) (*a*)), ఒక సందులో దూరి, తప్పించుకొని, సురక్షితముగా ఉండెను. తరువాత మళ్లీ రాజు పండు-కొని గాఢనిద్ర పోయేటప్పుడు (167. 598), ఆయన దేహము కరిచి, నెత్తురు తాగుతూ, పూర్వము పేను యేలాగు జీవిస్తూ ఉండెనో (448. 553.), ఆలాగే ఆ పరుపులో సుఖముగా జీవిస్తూ ఉండెను కాబట్టి, ముందు జాగ్రత గలవారు యెప్పుడూ సుఖముగా ఉందురు. (204. 166. 219. 387.).

NOTE (*a*) మాయము+అయి+పోవుట. The two last words coupled together have nearly the same meaning as అవుట. *Became invisible.*

## EXERCISE XLIII

ఒక పల్లెటూరిలో (*a*) ఒక శూద్రుడు కలడు (432.). అతడు ఒక కోతినిన్ని ఒక మేకనున్ను పెంచుతూ ఉండెను (448.). ఇట్లా ఉండగా (599 (2) (*ii*)), అతనికి మరియొక ఊరికి పోవలసిన పని వచ్చినప్పుడు (*b*) (414. 599. (*i*) (*c*)), పెరుగన్నపు (*c*) మూట కట్టు-కొని, మేకనున్ను కోతినిన్ని తనతో కూడా తీసుకొని పోయెను. తరువాత దోవలో ఒక కోనేరు ఉండగా (599 (2) (*ii*)), అక్కడ నిలిచి, మేకనున్ను కోతినిన్ని ఆ గుంట గట్టున ఒక చెట్టుకు కట్టివేసి (339), వాటి దగ్గిర పెరుగన్నపు మూట ఉంచి (494), తాను నీళ్లలో దిగి, పళ్లు తోముకొని, మళ్లీ గట్టుకు వచ్చేటప్పటికి (599 (*i*) (*c*)), ఆ కోతి పెరుగన్నము అంతా తిని, తన చేతులకు అంటుకొని ఉన్న పెరుగు ఆ మేక మూతికి రాచి, (376.), తాను యేమిన్ని యెరుగని-

దానికి దూరముగా కూర్చుండి ఉండెను (539. 540. 447.). ఆ కూతురు వచ్చి చూచేవరకు (598.), తాను గట్టున ఉంచిపోయిన అన్నములో (d) ఒక మెతుకయినా లేకపోయెను (384.). మేక మూతికి మాత్రము పెరుగు అంటుకొని ఉండెను కాబట్టి, ఆ మేక యేమీ తప్పు చేయక పోయినప్పటికీ (590. 599. (i) (c)), అతడు విచారించక, మహా కోపము తెచ్చుకొని, దాన్ని బాగా కొట్టెను గనుక, అవివేకులయిన ప్రభువులు న్యాయాన్యాయములు విచారిం-చరు. (e) (154. 104. 881.)

NOTES (a) వల్ల+ఉను the ట is inserted for euphony. (b) *Or* కలిగినప్పుడు especially in the Cuddapa district. (c) పెరుగన్నము = పెరుగు + అన్నము. (d) Idiomatic. Equals తాను పోయినప్పుడు ఉంచిన అన్నము. (e) న్యాయము + అన్యాయము.

## EXERCISE XLIV

ఒక బ్రాహ్మణుడు ఒక కన్యకను చిన్నతనములోనే వివాహము చేసుకొని, చాలా కాలమువరకు తనకు సంతానము లేకపోయినందున (363. 594.), మరియొక కన్యకను వివాహము చేసుకొనెను. ఆ భార్యకున్ను బహు దినములదాకా బిడ్డలు లేక (502. 407.), తుదకు ఒక కుమారుడు పుట్టెను. భార్యా భర్తలు (104.) ఇద్దరున్ను వాణ్ణి చాలా గారాబముతో పెంచి (237), వాడు యేమి చేసినా (591), దానికి అంతా సమ్మతించి, యెవరయినా వానిమీద కోప పడినప్పుడు (599. (i) (c)), వారిని తిట్టుతూ వచ్చిరి (500). వారు ఈలాగు చేసినకొద్దీ (598.), (2) అతడు మరింత రేగి, ఇంట్లో మాత్రమే కాకుండా (221), బయిట కూడా చెడు పనులు చేయ నారంభించెను. (478.). అప్పుడు ఊరివారందరున్ను వీడు చేసే దుర్మార్గములకు సహించలేక, (502) తల్లిదండ్రుల వద్దికి వచ్చి చెప్పగా, అప్పుడున్ను వారు తమ కుమారుణ్ణి యేమీ అనక, ఊరివారిని తిట్టసాగిరి. తరువాత ఆ చిన్నవాడు మరియొక నాడు ఈలాగు చేసేటప్పటికి

(599 (*i*) (*c*)), ఊరివారు వాణ్ని పట్టుకొని, బాగా కొట్టినంతలో (599. (2) (*v*) (*b*)), తల్లిదండ్రులు వచ్చి, వారు కొట్టినది చూచి (544), యేమీ చేయలేక (411.), చాలా దుఃఖపడిరి కాబట్టి, చిన్న వాండ్లు చెడుపనులు చేసినంతలో (599 (2) (*v*) (*b*)), తల్లిదండ్రులు కనిపెట్టి (104), వెంటనే మాన్పవలెను. (451.).

## EXERCISE XLV

అంగదేశములో ఒక బ్రాహ్మణునికి ఇద్దరు భార్యలు ఉండిరి (377.). వారిలో పెద్దామెకు (*a*) మాత్రము ఒక కుమారుడు. చిన్నామెకు (*a*) బొత్తిగా సంతానము లేకపోయినందున (363. 594.), ఆమె కూడా ఈ చిన్నవాణ్నే తన కొడుకువలె భావించుకొని, పెంచుకొంటూ ఉండెను (448). ఈ ప్రకారము ఆ చిన్నవాణ్ని యేడు నెలలవరకు వారిద్దరున్ను ఒకరు మార్చి ఒకరు (*b*) ఒడిలో పెట్టుకొని, ఒకప్పుడున్ను వాణ్ని కింద వదలిపెట్టకుండా పెంచుకొంటూ ఉండిరి (505.). ఇంతలో ఆ బ్రాహ్మణుడు తన భార్యలను వెంటబెట్టుకొని, రామేశ్వరమునకు యాత్ర వెళ్లేటందుకు ఇల్లు బయలుదేరెను (595.), అతడు కొన్ని దినములు ప్రయాణము చేసిన తరువాత (599 (*i*) (*d*)), దారిలో చనిపోయెను. అప్పుడు అతని భార్యలు ఇద్దరున్ను ఆ చిన్నవాణ్ని యెత్తుకొని, కొంతదూరము వెళ్లేటప్పటికి (599. (*i*) (*c*)), అక్కడ ఒక అగ్రహారము అగుపడెను. అక్కడికి వారి గ్రామము చాలా దూరము అయినందున (326. 594. 404.), అంత దూరము ఆ బిడ్డను యెత్తుకొని పోలేక (502), ఆ అగ్రహారములో చాలా దినములవరకు వాసము చేస్తూ ఉండిరి (448). ఈలాగు ఉండగా (599 (2) (*ii*)), కొన్ని దినములకు వారిద్దరిలో ఒకరికొకరికి (*c*) కలహము పుట్టినందువల్ల (594), కన్నతల్లి (*d*) పిలిచినప్పుడు (599 (*i*) (*b*)), చిన్నామె ఆ చిన్నవాణ్ని పోకుండా చేసి (505), తనవెంట బెట్టుకొని, వెళ్లిపోయినంతల్లో (599 (2) (*v*) (*b*)), పెద్దామె గ్రామ మునసబు దగ్గిరికి

పోయి (c) ఈ సంగతినిగురించి ఫిర్యాదు చేసెను. అప్పుడు అతడు విచారణ చేసేనిమిత్తము (595) వీరిద్దరినిన్ని పిలిపించి, అడుగగా (599 (2) (i)), పెద్దామె మాటలవల్ల పెద్దామె కన్న తల్లి అయినట్టున్ను (d) (602), చిన్నామె మాటలవల్ల చిన్నామె కన్న తల్లి అయినట్టున్ను (602), అగుపడినందున (594), నిశ్చయము యేమిన్ని తెలియక పోయెను (364.). అంతలో గ్రామమునసఫు దీని నిజము కనుక్కొనే నిమిత్తము (595), బహు దూరము ఆలోచన చేసి, చివరకు ఈ కుమారుణ్ని చీల్చి, చెరి సగము చేసి, చెరి యొక ముక్క ఇచ్చేటట్టు (602), తీర్పు చేసి, వారితో చెప్పగా (599 (2) (i)), చిన్నామె నోరు మూసుకొని, ఊరకుండెను. పెద్దామె కంటికి కడవెడు (f) నీళ్లు తెచ్చుకొని, యేడ్చెను. ఆలాగు చీల్చి ఇవ్వడమునుగురించి పెద్దామె దుఃఖపడినట్టు, (473. 563.) చిన్నామె దుఃఖపడకుండా దానికి ఒప్పుకొనెను గనుక (505), మునసఫు నిజము కనుక్కొని, ఆ చిన్నవాణ్ని పెద్ద భార్యకు ఒప్పగించి, చిన్నామెను శిక్షించి, పంపివేసెను (339.) కాబట్టి, బాగా ఆలోచించిన కొద్దీ (598), (2) నిజము బైట పడును.

NOTES (*a*) పెద్దామె = పెద్ద + ఆమె. Lit. *The great she*, i. e. *The elder one*. చిన్నామె = చిన్న + ఆమె *The little-she*, i. e. *The younger one*. See para 206. (*b*) Lit. *One having changed, one*, i. e. *in turns*. (*c*) వారు ఇద్దరిలో ఒకరికి + ఒకరికి. *Amongst them to the one, to the other* (para 200) *a quarrel having arisen*, i. e. *A quarrel having arisen between them*. (*d*) కన్న past relative participle of కను. *The real mother*. Lit. *The mother who bore (him)*. (*e*) గ్రామమునసఫు *The village magistrate (munsiff)*. గ్రామము + మునసఫు (Hinds). (*f*) కడవ + ఎడు *a pot-full*, para 679.

## EXERCISE XLVI

ఒక శూద్రునివద్ద ఒక గేదె ఉండెను (378). అది నిత్యమున్ను శేరు పాలు ఇచ్చేది (547.). అతడు ఆ పాలు రెండు డబ్బులకు అమ్ముకొని, అందువల్ల జీవనము చేస్తూ ఉండెను (448.). ఇట్లా ఉండగా (599. (2) (ii)), ఒకనాడు అతడు యోచన చేసి—'ఈ గేదె ఇచ్చే

పాలు అమ్ముకొంటే (535. 566.), రెండు డబ్బులే గదా రోజుకు దొరుకుతున్నవి (681.). ఇందువల్ల నేను భాగ్యవంతుడను కాను గనుక (393.), దీని పొదుగు కోసి, లోపల ఉండే పాలు అన్నీ తీసి, ఒక్క మాటే అమ్ముకొన్నట్టయితే (101. 300. 568.), నాకు నిండా భాగ్యము వచ్చును'—అని (*a*) ఆలోచించుకొని, ఆ గేదె పొదుగు కోసెను. అప్పుడు అతడు లోపల చూచేటప్పటికి (599. (*i*) (*c*)), నెత్తురున్ను మాంసమున్ను తప్ప, మరి యేమిన్ని అగుపడక పోయి-నందున (594.), అతడు చేసిన పనికి చాలా విచారపడెను కాబట్టి, తృప్తిలేనివానికి చాలా నష్టము వచ్చును. (166. 308.)

NOTE (*a*) See note on exercise xxviii.

## EXERCISE XLVII

In this conversation రా and బ్ర represent two Indians named రామయ్య and బ్రహ్మయ్య.

రా. యెవరు వారు, తలుపు కొట్టేది? (*a*) 549.

బ్ర. నేను బ్రహ్మయ్యను. 393.

రా. మీరా? యెవరో అనుకొన్నాను. ఉండండి. ఇదుగో వస్తున్నాను. లోపలికి రండి. కూర్చోండి. యేమి పనిమీద వచ్చినారు? (*Gram.* కూర్చుండండి.)

బ్ర. యేమీ లేదు. మీ దర్శనానికి వచ్చినాను. 219. 119.

రా. నేను మొన్నటి దినము కబురు పంపించినప్పుడు, మీరు ఇంట్లో లేరు, కాబోలు. 599. (*i*) (*c*) 682.

బ్ర. అవునండి. ఇంట్లో ఉంటే, రానా? 321. 304. 566.

రా. అవును. మీరు ఇంట్లో ఉంటే, వచ్చేవారే. దానికి సందేహము లేదు. ఊరికే అడిగినాను. అప్పుడు యెక్కడికి వెళ్లి ఉంటిరి? 523. 447.

బ్ర. గ్రామాంతరము (*b*) వెళ్లి ఉంటిని. 447.

రా. యెందు నిమిత్తము?

బ్ర. మా కుమారుని వివాహమునుగురించి కొంచెము ధాన్యము కావలసి ఉంది, (వెళ్లి ఉంటిని.) 502. 437.

రా. పెండ్లి యెప్పుడు చెయ్యబోతారు? 322.

బ్ర. జ్యేష్ఠమాసములో చెయ్యవలెనండి. 454. 304.

రా. రంగయ్య మీకు ఇవ్వవలసిన రూపాయీలు ఇచ్చివేసినాడా? 435. 454. 538. 339. (*vul.* ఇచ్చివేశాడా? 271. 283.)

బ్ర. యేదీ? (*c*) ఇంకా ఇవ్వలేదు. ఇచ్చినపక్షమందు, మీ బాకీ తీర్చివేయునా? 571. 339.

రా. అందుకు మీరేమి ఆలోచించినారు? (మీరు+యేమి.)

బ్ర. నాకేమీ తోచలేదు (441). ఒక సారి మీరు వస్తిరట్టాయెనా (580.), భయపడి, ఇచ్చివేసునేమోగాని (303), లేకపోతే (570), ఇచ్చేమార్గము కనపడదు. (నాకు+యేమి.)

రా. ఆలాగు ఇచ్చెనట్టాయెనా, నా బాకీ తీర్చివేస్తారా? 580. 339.

బ్ర. అందుకేమి సంశయము? అతను ఇచ్చిన తక్షణమే, మీకు తీసుకోండి. (అందుకు+ఏమి.) 599. (*i*) (*b*).

రా. మీరు ఇవ్వక పోతిరా, మళ్లీ కావలసినప్పుడు బదులు పుట్టదు, సుమండి. 579. 435. 437. 599. (*i*) (*c*) 683.

బ్ర. ఆలాగే కానివ్వండి. 227.

రా. మీరు నాలుగు రోజులు తాళి వచ్చినపక్షమందు, మనమిద్దరమున్ను అతని ఇంటికి వెళ్లుదాము. 571. 237. 395. 269.

బ్ర. మంచిదండి. జగ్గరాజుగారి ఇంటికి యెప్పుడు వెళ్లుదాము?

రా. ఇప్పుడు యెట్లా వెళ్లడము? ఆయన ఇక్కడికి వచ్చినప్పుడు మీరు రాలేదు. 599. (*i*) (*c*) ఇప్పుడు వచ్చి, తొందర చేస్తారా?

బ్ర. ఆయన యెప్పుడు వచ్చినారు? నేను యెప్పుడు రాకపోయినాను. 364.

రా. ఆయన మొన్నటి దినము వచ్చినారు. అప్పుడు మీరు రాక- పోతిరి. 364.

బ్ర. మొన్నటి దినము గ్రామాంతరము (*b*) వెళ్లి ఉంటిని. ఊళ్లో ఉంటే, రాకుండా ఉందునా? (*Or* రాక పోదునా? 583.)

రా. అవును. నిజమే. ఇంట్లో ఉంటే, వచ్చేవారే. మీరు మొన్న వచ్చి ఉంటే, నేనున్ను శిఫారసు చేసేవాణ్నే. 583.

బ్ర. నేడు ఆయన వచ్చునా? (*Or* వచ్చేనా? 317.)

రా. యేమో (*d*) వస్తే, వస్తాడు (566.). లేక పోతే, లేదు. (*Or* రాడు.) 570.

బ్ర. నేడు రాకపోతే (567), ఆయనను చూడడానికి మరెప్పుడు సమయము? (మరి+ఎప్పుడు.) 476.

రా. మనకు యెప్పుడు సందర్భమయితే, అప్పుడు పోదాము. ఇంతలో ఆయన ఇక్కడికి వస్తే, ఇక్కడనే చూతాము. (సందర్భము+అయితే) (535.)

బ్ర. అయితే నేను సెలవు పుచ్చుకొందునండీ? (*e*).

రా. యేమి అవసరము? ఇంకా కొంత సేపు తాళి, పోవచ్చును (453.). ఉండండి (375). ఇంటికి వెళ్లి, యేమి చేయబోతారు? 322.

బ్ర. మరేమి లేదు. మా అల్లుడు వచ్చి ఉన్నాడు. (447.) అతడు ఒంటరిగా ఉన్నాడు. అతడు రాక పోతే, మీ ఇష్టప్రకారము ఉండేవాణ్నే. (మరి+ఏమి.) 884. 583.

రా. అవశ్యము వెళ్లవలెనో? (*f*) 454. 302.

బ్ర. అవునండి. అతడు ఒంటరిగా ఉన్నాడు.

రా. ఆయనతో కొంత సేపు మాట్లాడి, తరువాత వస్తారా?

బ్ర. నేడు రావడానికి అనుకూలపడినట్టయితే, వస్తాను. లేక పోతే, రేపు వస్తాను. 476. 568. 570. [68.

రా. రేపయినా తప్పకుండా రావలెనుమండి. (రావలెను.) 505. 683.

బ్ర. అవశ్యము వస్తాను.

రా. ఒకవేళ మరిచిపోయి రాక పోతిరా, మళ్లీ మీతో మాట్లాడు-తానేమో, చూడండి. 578. 303.

బ్ర. మంచిదండి. (304.)

రా. మీరు వచ్చేటప్పుడు, మీ అల్లుణ్ని కూడా పిలుచుకొని రండి. ఆయన వచ్చునా? (*Or* వచ్చేనా? 317.) 599 (*i*) (*c*).

బ్ర. యేమో (*d*) వస్తే, పిలుచుకొని వస్తాను. 566.

రా. అట్లా కాదు. యేలాగయినా పిలుచుకొని రావలెను. 219. 454.

బ్ర. యేమి అతనితో అంత ఆవశ్యకము?

రా. మరేమీ లేదు గాని, ఆయనను చూడవలసి ఉన్నది. 435. 454.

బ్ర. అవును. అతడు బాగా చదువుకొన్నవాడు గనుక, చూడ-వలసినవాడే. 540. 414.

రా. ఆయన యెవరిదగ్గిర చదువుకొన్నాడు?

బ్ర. గానుగపాటి వెంకటశాస్త్రులవారిదగ్గిర చదువుకొన్నాడు. (*g*)

రా. ఆయన గట్టివారేనా? 301.

బ్ర. అబ్బో! ఆయన చతుశ్శాస్త్రపండితులే (*h*) మీరెరుగరా? (మీరు+ఎరుగరా?) 383.

రా. యెరుగుదును గాని, అంత బాగా యెరుగను. మనము పిలిస్తే, మన ఇంటికి వత్తురా? 169. 536. (*Or* వచ్చేరా. 317.)

బ్ర. ఆయనకు మరేమి పని లేక పోతే, వస్తారు. దానికి యేమి సందేహము? (మరి+యేమి.) 570.

రా. అయితే పిలుచుకొని వస్తారా?

బ్ర. మీరు రాకూడదండీ? (*e*). మీరు వచ్చి పిలిస్తే, తప్పకుండా వత్తురు. 505. 586.

రా. అయ్యో! రాకూడకేమి? (*i*) గాని, నేడు ఇక్కడికి ఒక పెద్ద-

మనిషి వస్తారు. అందునిమిత్తము నేను ఇంట్లో ఉండవలెను. మీరు పిలిస్తే, రారా? 582.

బ్ర. వత్తురు గాని, నేను పిలవడము అంత మర్యాదగా ఉండదు. మా ఇంటికి అయితే ఫరవా లేదు. 471.

రా. అయితే నేను వద్దు. రేపటిదినము మనమిద్దరమూ కూడా వెళ్లి, పిలుచుకొని వత్తాము. (మనము+ఇద్దరమూ. 237.)

బ్ర. అయితే ఆలాగే కానివ్వండి (227.). నాకు సెలవు ఇవ్వండి. వెళ్లి, తిరిగి రేపు వస్తాను.

రా. మంచిది. వెళ్లి, రండి.

NOTES (*a*) కొట్టేది is added in explanation, and stands in apposition to వారు. Lit. *Who are they, that which knocks the door?* The whole sentence is equivalent to తలుపు కొట్టేవారు యెవరు? (*b*) గ్రామము+అంతరము (*difference*) 884. Hence it means *another village*. (*c*) యేది is very idiomatic. It is short for అతను ఇచ్చిన సొమ్ము యేది? It implies. *Where is the money?* i. e. *I have not received any money from him.* (*d*) See note on exercise xviii. (*e*) The lengthened ఆ here denotes a question, which is made apparent by the tone of the voice (f) Here the tone of the voice makes final దా denote not merely doubt, but also a question. *You must not really go, must you?* (*g*) గుడిపాటి is the house name, or surname. (ఇంటిపేరు); వెంకటశాస్త్రులు is the personal name (పేరు). The affix వారు is merely honorific. (*h*) *He is a Pundit of the four Shasters.* చతుర్ is the Sanskrit for *four*. 167. (*i*) రాకూడక+ఏమి Neg. past verbal partic. of కూడు attached to the infinitive రా. (455). Literally, *It not being befitting (to me) to come, What?* i. e. *Why should it not be befitting to me to come?* i. e. *There is no reason why I should not come.*

## EXERCISE XLVIII

IN this exercise an English gentleman (ఇ) gives directions to his Indian servant (నా) about a journey by boat from Masulipatam to Bezwada, and thence by palanquin to Guntoor.

ఇ. రామస్వామీ! నీవు మాకంటె ముందుగా బెజవాడకు వెళ్ల-వలెను. (*vul.* వెళ్లాలె:) 454. 63.

నా. చిత్తము. తమ సెలవు యెప్పుడయితే (*a*) అప్పుడే వెళ్లుతా-నండి. 145. 304.

ఇ. మంచిది. గురువారము మధ్యాహ్నము బయలుదేరి వెళ్లు.

నా. తమరు యెప్పుడు బయలుదేరుతారండి? 304.

ఇ. సోమవారమునాడు బైలుదేరి, మంగళవారమునాటికి అక్కడికి వస్తాము గనుక, మేము పడవ దిగేవరకు (599 (*i*) (*c*)), యెనమండుగురు బోయీలనున్ను రెండు సవారీలనున్ను నలుగురు కావటివాళ్లనున్ను అక్కడ సిద్ధముగా ఉంచవలెను. (*Vul.* ఉంచాలె.)

నా. చిత్తమండి. (*b*) 304.

ఇ. నీవు బెజవాడకు వెళ్లిన తక్షణమే (599 (*i*) (*b*)), దొరసానిగారు సవారిమీద గుంటూరుకు వెళ్లేటందుకు (595), యెనమండుగురు బోయీలనున్ను ఒక మషాల్జివాణ్ని న్ని కుదర్చవలసినది. 454.

నా. తమకోసము బోయీలు అక్కరలేదా? 438.

ఇ. గుర్రముమీద వెళ్లుతాను గనుక, బోయీలు అక్కర లేదు.

నా. ఆ ఊళ్లో (*c*) నా అంతట నేనే విచారించేటట్టయితే (183. 568.), బోయీలు దొరికేది కష్టము (542.). తమరు అక్కడి తహస్సీల్దారుగారికి ఒక చీటి దయచేస్తే (179. 566.), బాగా ఉంటుంది.

ఇ. మంచిది అలాగే ఇస్తాను గాని (*d*) నీవు కూడా వెళ్లి, ఆయనతో చెప్పవలెను. (*Vul.* చెప్పాలె.) 454.

నా. చిత్తము.

ఇ. మంగళవారమునాడు మేము పడవ దిగగానే (599 (*i*) (*b*)), నౌకరులందరూ (*e*) ఆలస్యము లేకుండా భోజనము చేసేనిమిత్తము (595.), వంటచేసి, సిద్ధముగా ఉంచు. మీరందరున్ను ఆ రోజుననే కృష్ణ దాటి, సాయంకాలానికి (119) మంగళగిరి వెళ్లనలసి ఉంటుంది. 435. 454.

నా. చిత్తము. ఆ ప్రకారముగానే అన్నీ తయారు చేసి, ఉంచుతానండి. 304. (అన్నీ equals అన్నిన్ని 217. *end.*)

ఇ. అన్నీ సరే గాని, మన సామాను గుంటూరు చేరేటందుకు (595), రెండు బండ్లు మాట్లాడవలెను. (*or* బళ్లు.) 128, (*d*).

నా. బెజవాడలో మాట్లాడి వినియోగము లేదండి. 503.

ఇ. యెందుచేత? కృష్ణ దాటడానికి అసాధ్యముగా ఉంటుందా? 476. 387.

నా. బండ్లు దాటడానికి బల్లకట్టయితే (*f*) ఉన్నది గాని, యెక్కించేది దించేది చాలా ప్రయాసమండి. (*or* బళ్లు.) 544. 304.

ఇ. మరి అందుకు యేమి ఉపాయము? [ప్రయాసము+అండి.]

నా. కృష్ణ దాటి, బండ్లు విచారిస్తే, సులభముగా దొరుకుతవండి. 566. 304. (*or* బళ్లు.) 128, (*d*) (దొరుకుతవి+అండి.)

ఇ. అక్కడివి అన్నీ పల్లెటూళ్లే. బండ్లు యెక్కడివి? 300. 423.

నా. గుంటూరునుంచి వచ్చిన తిరుగు బండ్లు అక్కడ ఉంటవండి. వాటిని విచారించవచ్చును. (*or* బళ్లు.) 538. 453.

ఇ. సరే. అవి తిరుగు బండ్లు గనుక, తక్కువ బాడిగెకు కూడా దొరుకును. (*or* దొరుకుతవి.)

నా. ఆ మాట వాస్తవమేనండి. 304. (వాస్తవమే+అండి.)

ఇ. మేము బుధవారమునాడు రాత్రి యెనిమిది గంటలకు మంగళగిరికి వస్తాము.

నా. చిత్తము. తమరు వచ్చేటప్పటికి, తేనీళ్లు మొదలయినవి తయారు చేసి ఉంచవలెనా? 599 (*i*) (*c*) 454.

ఇ. కొత్త మనుష్యునివలె యెందుకు అట్లా అడుగుతావు? నీకు తెలియదా? మేము వచ్చి, ఊరికే ఉపవాసము (*g*) ఉంటామా? 440.

నా. చిత్తము. తెలుసునండి. 304. (తెలుసును+అండి.)

ఇ. గురువారము తెల్లవారిజామున మా భోజనము కాగానే (599 (*i*) (*b*)), నీవున్నూ ఆయాయున్నూ బండిలో కూడా గుంటూరుకు

వెళ్లవచ్చును (453). మేము ఆరు యేడు గంటలకు బైలుదేరి, వస్తాము గనుక, మేము వచ్చేవరకు (599. (*i*) (*c*)), మా బసలో అన్నీ తయారుగా ఉండేటట్టు జాగ్రత పెట్టవలెను. 595. 454.

NOTES (*a*) *Lit.* If your permission is at any time, then I will go, sir, i. e. I will go whenever you bid me. (*b*) చిత్తము+అండి See note on exercise xvi. (*c*) Or ఊరిలో. (*d*) See note on exercise xvii. (*e*) నౌకరులు+అందరూ or అందరున్ను. (*f*) అయితే here is very idiomatic, and, is equivalent to the English expression—*As for.* (Compare end of para. 183.) *As for a ferry-boat, there is one*, i. e. *There is indeed a ferry-boat.* (*g*) Idiomatic for ఉదయానకుగా.

## EXERCISE XLIX

THE fifteen following exercises are in illustration of chapter xvi of the Grammar, which treats of NOUN SENTENCES. Before commencing them, read to the end of para 615 of the Grammar.

The following conversation is between two respectable Hindoos named Ramayya (రా), and Krishnayya (కృ), who meet at a distance from their respective homes which are in neighbouring villages.

రా. ఓహో! కృష్ణయ్యగారూ! (108) మిమ్మును చూచి, చాలా దినములు అయినది (504). ఇన్నాళ్లు యెక్కడికి వెళ్లినారు? యెక్కడా కనపడడము లేదే! (ఇన్ని+నాళ్లు.) 219. 452.

కృ. యేమో (*a*) తెలియదా? ఉదరపోషణార్థము (*b*) వెళ్లి ఉంటిని. 148. 447.

రా. ఇప్పుడు మీరు యెక్కడనుంచి రావడము? 471. *Or* వస్తున్నారు?

కృ. మా గ్రామమునుంచే.

రా. మీ వారందరూ సుఖముగా ఉన్నారా? 387. (వారు+అందరు.)

కృ. మీ కటాక్షమువల్ల సుఖముగా ఉన్నారు.

రా. శేషయ్యగారు మొదలయినవారు బాగా ఉన్నారా?

కృ. ఇప్పుడు వారు చాలా భాగ్యవంతులు అయినారే! (300.) ఆ సంగతి మీకు తెలియదా? 440.

రా. అట్లాగా! అంత బీదవారికి యేలాగు భాగ్యము వచ్చినదో, ఆశ్చర్యముగా ఉన్నది. 612.

కృ. యేమి ఆశ్చర్యము? ఈ సంవత్సరము వారి భూములు అన్నీ బాగా పండినవి. దానివల్ల చాలా సొమ్ము దొరికినది.

రా. మా గ్రామము యేలాగు పండినదో, ఆ సంగతి తెలుసునా? 614.

కృ. అది యేలాగు పండినదో, నాకు తెలియదు. 612.

రా. మా చిన్నవాడు ఊళ్లో ఉన్నాడో, లేడో, ఆ సంగతి యేమయినా మీకు తెలుసునా? (*Cud.* ఊరిలో) 615.

కృ. లేనట్టున్నది. 597. (లేనట్టు+ఉన్నది.)

రా. యెక్కడికి వెళ్లినాడో, (మీరు) వినలేదా? 612.

కృ. వినలేదు.

రా. ఇప్పుడు మీరు యెక్కడికి వెళ్లుతారు?

కృ. మా కూతురి ఊరికి వెళ్లుతాను.

రా. అక్కడ జగ్గరాజుగారి కూతురికి యెప్పుడు వివాహము చేస్తారో, తెలుసుకొని వస్తారా? 612.

కృ. ఆహా! దానికేమి! తెలుసుకొని వస్తాను. (దానికి+యేమి.)

రా. మీతో కూడా వచ్చినవారు యెవరో, కనుక్కొన్నారా? 540. 612. 331.

కృ. యెవరో తెలియలేదు గాని, వారు బహు మంచివారు. 612.

రా. మీరు మళ్లీ యెప్పుడు వస్తారు? ఒక నెల పట్టునా?

కృ. యెందుకండీ నెల దినములు? అయిదారు దినములలో వస్తాను. (యెందుకు+అండి. 304.) (అయిదు+ఆరు.)

రా. వచ్చేటప్పుడు, మా ఊరికి వస్తారా? 599 (*i*) (*c*).

కృ. ఈ మార్గాన వస్తే, మీ ఊరికి రాకపోను. 145. 566. 368.

రా. ఈ మార్గానే రండి. 300.

కృ. అవును (321). నాకు ఈ మార్గమే బాగా ఉన్నది గాని, మా కూతురికి ఇష్టమవునో, కాదో, తెలియదు. 615.

రా. యేమో (*a*). వస్తే మాత్రము, మా ఊరికి రాకుండా పోవద్దు, 566. 505. 457.

కృ. అదేమి (*c*)? అట్లా సెలవు ఇస్తారూ (*d*)! ఈ మార్గాన వస్తే, రాకుండా పోతానా? అవశ్యము వస్తాను. 587. 505.

రా. మంచిది. వెళ్లిరండి. నేను చెప్పినది మాత్రము మరిచిపోకండి. 542. 358.

NOTES (*a*) See note on exercise xviii. (*b*) ఉదరము+పోషణము+అర్థము. 884. 148. *For the nourishment of the stomach.* (*c*) అది+యేమి. Lit. *That* (*is*) *what?* i. e. *What do you mean by that?* (*d*) సెలవు ఇచ్చుట is a polite form for చెప్పుట. (Lit. *To give permission.*) *Will you really say so?* The tone of the voice and the lengthening of the final letter implies a question.

## EXERCISE L

BEFORE learning this exercise, read to the end of para 623 of the Grammar.

In this conversation ఇ represents an Englishman, and హి a respectable Indian.

ఇ. ఈ దేశములో కంసాలులు సవారీ యెక్క-కూడదని విన్నాను. యెందుచేత? 455. 616. 620. 621.

హి. పూర్వమునుంచి యెక్క- (*a*) మామూలు లేదు. యెందుచే-తనో, అట్లా జరుగుతున్నది. 525. 302, (2.)

ఇ. సవారీ మాత్రమేనా? ఇంకా యేమయినా ఉన్నదా? 301.

హి. ఇంకా కొన్ని పనులు చేయకూడదండి. (455.) అవి యేమే-మిటో, చెప్పుదునా? (యేమి+యేమిటో) 199. 612.

ఇ. యేమేమిటో స్పష్టముగా చెప్పండి. ఇదివరకు నేను అవి యెప్పుడున్ను వినలేదని తోస్తుంది. 621.

హి. పెండ్లి మొదలయిన శుభ కార్యములకు గాని, ఉత్సవాదు గాని. వారి ఇంటి బయిటి గోడలకు సున్నము కొట్టకూడదు. 214. 455.

ఇ. ఇంకా మరేమి చేయకూడదో, చెప్పండి. (మరి+యేమి) 612.

హి. వారి ఇంటి బయిటి ద్వారమునకు తోరణమున్ను పువ్వులున్ను కట్టకూడదు. 217. 455.

ఇ. ఈ సంగతి ఇదివరకే యెవరో నాతో చెప్పినట్టు తోస్తుంది. (648). ఇంకా యేమయినా ఉంటే, చెప్పండి. 566.

హి. పెండ్లిలో భజంత్రీమేళము ఇంట్లో వాయించవచ్చును గాని, బయిట వాయించరాదు. 147. 453. 456.

ఇ. వాండ్లు ఈ కార్యాలు చేసుకొంటే, యెవరి సొమ్మయినా పోతుందా? 119. 566.

హి. యెవరి సొమ్మున్ను పోదు గాని, పూర్వమునుంచి యెందుచేతనో అట్లా జరుగుతున్నది. 302, (2.)

ఇ. ఈ ప్రకారము చేయవచ్చుననిన్ని, చేయకూడదనిన్ని, (623.) యెవరిచేతనయినా నిర్ణయింపబడినది—అని మీకు తోస్తుందా? 255. 620. 621.

హి. యెవరిచేతనున్ను నిర్ణయింపబడినట్టు నాకు తోచదు (441.). మామూలే (*b*) అని తోస్తుంది. 620. 621.

NOTES (*a*) Before ఎక్క understand వారు సవారీ. (525) *From ancient times there has been no custom by which they mount a palanquin.* (*b*) అది is understood. *It is the custom only.* 383.

## EXERCISE LI

BEFORE reading this exercise, learn to the end of para 630 of the Grammar.

ఒక అగ్రహారములో ఒక బ్రాహ్మణుడు కలడు (432.). అతనికి ఒక కుమారుడున్ను (377.). ఒకనాడు అతడు తన కుమారుణ్ని వెంట

పెట్టుకొని, ఒక ఊరికి పోతూ ఉండగా (599. (2) (*iv*)), ఆ చిన్న-వాడు ఊరికినే—'నాయనా (*a*), పులి వచ్చెను'—అని అరిచెను (629.). అప్పుడు తండ్రి వెనక తిరిగి చూడగా (599. (2) (*i*)), పులీ లేదు, గిలీ లేదు (688.). తరువాత మరి కొంత దూరము పోగా (599. (2) (*i*)), పులి వచ్చి, ఆ చిన్నవాణ్ని పట్టుకొనెను. అప్పుడున్ను అతడు పూర్వము అరిచినట్టే (598)—'పులి వచ్చెను'—అని అరిచెను (629.). మునుపటివలెనే ఇప్పుడున్ను ఊరికె అరుస్తున్నాడనుకొని (*b*), తండ్రి తిరిగి చూడకనే పోయెను (364.) గనుక, అబద్ధీకుల మాటలు యెవరున్ను నమ్మరు.

NOTES (*a*) నా+అయన. Lit. *He of me*, i. e. *my father*. (*b*) అరుస్తున్నాడు+అనుకొని. Like అనుట, the reflexive form అనుకొనుట is generally used without అని. 332. 630.

## EXERCISE LII

ఒకనాడు ఇద్దరు చిన్నవాండ్లు ఒక తోటకు వెళ్లిరి. వారిలో ఒకడు ఒక చెట్టుమీద మంచి పండ్లు చూచి, అవి కోయపోయినాడు (477), (3.): అప్పుడు రెండోవాడు (242)—'ఇదుగో! జాగ్రత సుమీ! (229. 683.) తోటవాడు గనుక (*a*) చూస్తే (566.), కొట్టుతాడన్నాడు (630). అయినప్పటికిన్ని ఆ చిన్నవాడు అతని మాటలు వినక, చెట్టు యెక్కి, పండ్లు కోసుకొని వచ్చెను (494). ఇంతలో తోటవాడు వచ్చి,—'ఈ పండ్లు యెందుకు కోసినావు?'—అని అడిగి, వాణ్ని పట్టుకొనెను (629.). అందుకు ఆ చిన్నవాడు—'ఈ పండ్లు నేను కొయ్యలేదు. వాడు కోసి, నా చేతికి ఇచ్చినాడు'—అని (*b*) తనకు బుద్ధి చెప్పిన స్నేహితుణ్ని చూపించగా (182. 538. 599. (2) (*i*)), ఆ తోటవాడు అతణ్ని పట్టుకొని కొట్టెను గనుక, దుర్మార్గుల సహవాసము చేయరాదు (456.).

NOTES (*a*) గనుక is very idiomatic, and is hardly able to be translated. Lit. *If therefore the gardener sees you.* (*b*) అని is here the full past verbal participle of అనుట. (621.) *Having said.*

## EXERCISE LIII

BEFORE reading this exercise, learn to the end of para 637 of the Grammar.

ఒకనాడు ఒక పిల్లిన్ని ఒక నక్కయున్ను ఒక చోట కూడి (217. 137. 141.), మాట్లాడుతూ ఉండగా (599. (2) (*iv*)), నక్క పిల్లిని చూచి,—'ఓ పిల్లీ, నీకు యేమయినా ఆపద వస్తే (219. 566.), దాన్ని తప్పించుకోవడానకు, యెన్ని ఉపాయములు నేర్చి ఉన్నావు?' (336. 476. 447.)—అని అడిగెను (629). అందుకు పిల్లి—'నాకు ఒక ఉపాయము తెలుసును (440.). వచ్చే ఆపదలు (535.) అన్నీ ఆ ఒక ఉపాయమువల్లనే తప్పించుకొంటున్నాను'—అని చెప్పగా (629. 599. (2) (*i*)), నక్క నవ్వి (494)—'నీకు తెలిసినది ఇంతేనా? (542. 301. 383.) నాకు తెలిసిన అన్ని ఉపాయములు నీకు తెలియవు గదా!' (440. 538. 681.)—అని దాన్ని పరిహాసము చేసెను. (621.). ఇట్లా ఉండగా (599. (2) (*ii*)), యెక్కడినుంచో వేట కుక్కలు ఆ మార్గాన వచ్చెను (302, (2.) 145.). పిల్లి ఆ కుక్కలను చూచి, అక్కడ ఉన్న ఒక చెట్టు యెక్కెను. నక్క చెట్టు యెక్కనేరక (465.), వేరే ఉపాయములున్ను తెలియక, ఆ కుక్కలనడుమ చిక్కుపడి, చచ్చిపోయెను గనుక (494. 323.), ఒక విద్యయైనా చక్కగా నేర్చుకొన్నవాడు సుఖపడును. (216. 540. 795.).

## EXERCISE LIV

ఒక చాకలవానివద్ద ఒక గాడిదె ఉండెను (378.). అది మూటలు మోసి మోసి బలహీనమయి (499. 319.), లేవడానకు సహా శక్తి లేక పడి ఉండెను (407. 447.). అప్పుడు ఆ చాకలవాడు దానిమీద పులి తోలు కప్పి, దాన్ని ఒక చేనిలోకి తోలెను. అక్కడ ఉన్నవాండ్లందరు దాన్ని చూచి (540.), (అది) పులి—అనుకొని (*a*), జడిసి, పారిపోయిరి. మరి కొంత సేపటికి ఆ చేను కాచేవాడు (540)—'దీని

నడతవల్ల ఇది పులిగా కనపడదు (405.). అయినా చూతాము'— అని (*b*) తాను ఒక గాడిదె తోలు కప్పుకొని, అక్కడికి వచ్చెను. ఈ గాడిదె అతణ్ని చూచి, మరియొక గాడిదె అనుకొని (*a*), అతని నద్దికి కూస్తూ పరుగెత్తెను. (495.). ఆ కావలివాడు దాని కూతవల్ల గాడిదె అని తెలుసుకొని (621.), దాన్ని చంపివేసెను గనుక (339), అవివేకులు తమకు తామే చెడిపోదురు. (183. 795.)

NOTES (*a*) See note on exercise li. (*b*) అని here is the past verbal participle of అనుట 621. *Having said*. It is here used idiomatically in the sense of అనుకొని.

## EXERCISE LV

THE following is a conversation between two respectable Indians named Subbayya (సు) and Brambayya (బ్ర).

సు. రామయ్యగారిని నిన్నటి దినము చూచినారా? 179.

బ్ర. చూచినాను. 673.

సు. ఆయన మీతో యేమయినా చెప్పినారా?

బ్ర. మీ పినతండ్రిగారి పేరట ఉత్తరము వ్రాసినానన్నారు. 631.

సు. యెవరిచేత పంపించినారో, చెప్పినారా? (*Cud.* పంపినారో.) 612.

బ్ర. ఒక కూలివానిచేత పంపించినానన్నారు. 631.

సు. ఆ కూలివాడు మళ్లీ జవాబు తీసుకొని వచ్చినాడని చెప్పి-నారా? 629.

బ్ర. చెప్పలేదు.

సు. ఈ వేళ సాయంత్రము మీరు ఆయనవద్దికి వెళ్లితే, నేను రేపు పది గంటలకు ఆయన ఇంటికి వస్తానని చెప్పుతారా? 324. 565. 637.

బ్ర. చెప్పుతాను. నేను ఆయనను నిన్న చూచినప్పుడు, మీరు ఊళ్లో ఉన్నారా? అని (నన్ను) అడిగినారు. 598. 636.

సు. అడిగితే, మీరేమన్నారు? (మీరు+ఏమి+అన్నారు.) 587.

బ్ర. ఊళ్లో ఉన్నారని చెప్పినాను. (*Cud.* ఊరిలో.) 636.

సు. మీరు ఇంకా యేమయినా చెప్పినారా?

బ్ర. నేను ఈ మధ్య మిమ్మును చూచినాననిన్ని, మీరు కొన్ని రోజులలో బందరు వెళ్లుతారనిన్ని, చెప్పినాను. 636. 623.

సు. నాకు యెరువు ఇచ్చిన పుస్తకాలనుగురించి ఆయన యేమైనా చెప్పినారా? 538.

బ్ర. మీరు అయిదు పుస్తకాలు యెరువు అడిగి తీసుకొన్నారని మాత్రము చెప్పినారు. 119. 636.

సు. అంతేనా? 301.

బ్ర. అంతే.

## EXERCISE LVI

Before reading this exercise, learn to the end of para 646 of the Grammar.

ఒక దొంగ ఒక పట్నానికి రాజు ఆయెను (119.). అప్పుడు అతనివద్దికి ఒక కవీశ్వరుడు వచ్చి (324.), అతనిమీద కొన్ని పద్యాలు చెప్పి (119),—తనకు యేమయినా సంభావన ఇమ్మని (*a*) అడిగెను. (327. 644. 640.) వెంటనే అతడు తనవద్ద ఉండే నౌకర్లను చూచి (*b*)—ఆ కవీశ్వరునిమీద ఉన్న బట్టలు అన్ని దోచుకొని, వెళ్లగొట్టండని ఆజ్ఞాపించెను. (*c*) (644.). వాండ్లు ఆ ప్రకారమే అతని బట్టలన్ని ఊడతీసుకొని, అతణ్ని వెళ్లగొట్టిరి గనుక, నీచులకు గొప్ప అధికారము వచ్చినప్పటికిన్ని (590), తమ నీచబుద్ధి మానరు.

NOTES (*a*) ఇమ్ము+అని. 254. (*b*) ఉండే is here used of imperfect past time. *Who were near him*. (*c*) వెళ్లగొట్టండి+అని. The particle అని is usually joined by contraction to the word which precedes it.

## EXERCISE LVII

అంగదేశములో ఒక రాజు కలడు (432.). అతనివద్దికి నిత్యమున్ను ఒక జ్యోతిష్కుడు వస్తూ ఉండును (*a*). ఒకనాడు ఆ రాజు ఈ

జ్యోతిష్కుని చూచి,—ఓయీ! నేను ఇంకా యెన్ని యేండ్లు బ్రతుకుతాను? చెప్పుమని అడిగెను (644. 640.). అతడు—తమరు ఇంకా రెండు సంవత్సరాలకంటే యెక్కువ బ్రతకరని చెప్పగా (629. 599 (2) (*i*)), రాజు ఈ మాట విని, బహు చింతాక్రాంతుడయి ఉండెను (*b*). అంతట దగ్గిర ఉండే మంత్రి ఈ జ్యోతిష్కుని చూచి,—రాజుగారు ఇంకా రెండు సంవత్సరాలకంటె యెక్కువ బ్రతకరని చెప్పితివి గదా (629. 681.). నీవు యెన్ని యేండ్లు బ్రతుకుతావు? చెప్పుమని అడిగెను (644.). అతడు—ఇంకా ఇరువయి సంవత్సరాలు బ్రతుకుతానని చెప్పెను (629.). అప్పుడు మంత్రి తన కత్తి దూసి, ఒక దెబ్బతో అతని శిరస్సు ఛేదించి, రాజును చూచి (494.), అయ్యా! తమరు ఇతని మాటలు నమ్మి, యెందుకు భయపడుతున్నారు? తన చావు తెలియనివాడు (540.) ఇతరుల చావు యెట్లా చెప్పగలడు? (460) గనుక, తమరు భయపడవద్దు (457.) అని ధైర్యము చెప్పెను (629). రాజు అతని బుద్ధికి చాలా మెచ్చుకొని, అనేక బహుమానములు ఇచ్చెను గనుక, జ్యోతిష్కుల మాటలు నమ్మరాదు. (456.)

NOTES (*a*) ఉండును here expresses *habit*. (308) *Would come*, i. e. *Was in the habit of coming*. (*b*) చింత+ఆక్రాంతుడు+అయి. *Having become one full of grief*.

## EXERCISE LVIII

In this conversation a gentleman named Martin (మా) sends his servant (రా) with a message to another gentleman named Smith (స్మి). The servant delivers the message, and brings back the answer to his master.

మా. రామస్వామీ! నీవు స్మిత్ దొరగారి ఇంటికి వెళ్లి,—నా ఒంట్లో జబ్బుగా ఉన్నది (391.). ఈ వేళ సాయంత్రము రావడానికి వల్లకాదు (466.). రేపు ప్రొద్దున వస్తానని ఆయనతో చెప్పు. 637. 635.

నా. చిత్తము. స్మిత్ దొరగారు ఇంట్లో లేకుంటే (570), ఆయన వచ్చేదాకా కనిపెట్టుకొని ఉండవచ్చునా? (599 (2) (*d*) 453.) లేక మళ్లీ త్వరగా రావలెనా? 454.

మా. ఆయన ఊళ్లో ఉన్నారంటే (566.) ఆయన వచ్చేపర్యంతము కనిపెట్టుకొని ఉండి (599 (2) (*d*)), ఆయనతో చెప్పి మళ్లీ రా. లేకపోతే, త్వరగా రా. 570.

నా. చిత్తము. తమరు రేపు ప్రొద్దున వస్తారని (నేను) చెప్పేదా? (*a*).

మా. ఇదివరకే అట్లా చెప్పుమని చెప్పినాను గదా? మళ్లీ యెందుకు అడుగుతున్నావు? 644. 681.

నా. చిత్తము. తమరు యెన్ని గంటలకు వస్తారని ఆయన అడిగితే, నేను యేమి చెప్పేదండి? 550.

మా. సుమారు ఆరు గంటలకు వస్తానని చెప్పు. 637.

నా. చిత్తము. వెళ్లి వస్తానండి (వస్తాను+అండి. 304.)

స్మి. యెవరు నీవు? (*or* యెవరవు. *Gram.* యెవడవు.)

నా. నేను మార్టిన్ దొరగారి నౌకరను.

స్మి. యెందుకు వచ్చినావు?

నా. దొరగారు ఒంట్లో జబ్బుగా ఉన్నదనిన్ని, ఈవేళ సాయంత్రము తమ ఇంటికి రాలేననిన్ని—తమతో చెప్పుమన్నారు. 623. 631. 644. 630.

స్మి. మంచిది. ఆయన యెప్పుడు రాగలరో కబురు పంపిస్తే, ఇంట్లో ఉంటానని చెప్పు. 460. 612. 566. 637.

నా. చిత్తము. రేపు ప్రొద్దున సుమారు ఆరు గంటలకు వస్తానని చెప్పుమన్నారు. 631. 644. 630.

స్మి. మంచిది. సంతోషమే (*b*). అట్లాగే రమ్మని చెప్పు. 640. 319.

నా. చిత్తమండి. 304.

స్మి. నేను రేపు పది గంటలకు బందరుకు వెళ్లవలసి ఉన్నది (435.). ఆలస్యముగా వస్తే, ఇంట్లో ఉండనని చెప్పు. 566. 637.

నా. చిత్తము. నేను సెలవు పుచ్చుకొంటానండి. 304.

మా. స్మిత్ దొరగారిని చూచినావా? 179.

నా. చిత్తము. చూచినానండి. 304.

మా. నేను చెప్పుమన్న కబురు ఆయనతో చెప్పినావా? (చెప్పుము+అన్న.) (*c*). 644. 272.

నా. చెప్పినానండి.

మా. ఆయన యేమన్నారు? (యేమి+అన్నారు. 630.)

నా. రేపు ఆరు గంటలకు వస్తే, ఇంట్లో ఉంటానని చెప్పుమన్నారు. 566. 640. 631.

మా. మంచిది. ఆయన ఇంకా యేమయినా చెప్పినారా?

నా. తాము రేపు బందరుకు వెళ్లుతామని చెప్పుమన్నారు. 631. 640.

మా. బందరుకా? యెన్ని గంటలకు వెళ్లుతారో, చెప్పలేదా? 612.

నా. చెప్పినారండి. పది గంటలకు బయలుదేరుతానన్నారు. 630.

మా. అట్లాగా? మంచిది. నేను కాయిలాగా ఉన్నానని ఆయనతో చెప్పినావా? 633.

నా. చెప్పినానండి.

మా. మంచిది. వెళ్లు.

NOTES (*a*) చెప్పుదా This is the neuter composite noun (542) with the sign of a question. It is here equivalent to చెప్పుదునా? Lit. *Is the thing which I should say—'You will not come to-morrow.'* Compare para 550. (*b*) Lit. *Pleasure*. Equivalent to the English expressions— *With pleasure—or—I shall be very glad (to see him)*. (*c*) అన్న Relative past participle of అను. *The message which I said 'tell'*, i. e. *The message which I told you to give.*

## EXERCISE LIX

Before reading this exercise, learn to the end of para 648 of the Grammar. This Conversation is between two Indians Bápayya (బా) and Venkayya (వె).

బా. వెంకయ్యగారూ! (729) మీరు ఈ మధ్య ఊళ్లో లేనట్టు విన్నాను (647.). యెక్కడికి వెళ్లి ఉంటిరి? 447. (*or* ఊరిలో.)

వె. మా అత్తవారి ఇంటికి వెళ్లి ఉంటిని.

బా. యేమి విశేషము? (*or* విశేషాలు. 119.)

వె. మా బావమరిదికి ఒంట్లో జబ్బుగా ఉన్నట్టు చెప్పినారు (647.). అతణ్ని చూచి వత్తామని వెళ్లినాను. (*a*).

బా. అట్లాగా? నేను మొన్నటి దినము కళ్లములోకి పోతూ, మీ ఇంటికి వెళ్లి, మిమ్మును పిలిచినాను (494.). అప్పుడు మీ కొడుకు మీరు ఊళ్లో లేనట్టున్ను, యెక్కడికో వెళ్లినట్టున్ను చెప్పినాడే గాని, మీ అత్తవారి ఇంటికి వెళ్లినట్టు చెప్పలేదు. 647.

వె. నేను వెళ్లిన సంగతి వాడికి తెలియదు. 545.

బా. మీరు మళ్లీ అక్కడనుంచి యెప్పుడు రావడము? (*b*).

వె. నిన్నటి రాత్రి వచ్చినాను. (210.) రావడముతోనే (474.) మీరు వచ్చి పిలిచినట్టు చెప్పినారు గాని (647.), అప్పుడే రావడానికి వీలు పడలేదు. (476.). నన్ను కామరాజుగారి ఇంటికి వెళ్లుమని మీరు చెప్పినట్టు విన్నాను (648.). యెందుకు వెళ్లుమన్నారు? 644.

బా. మరేమీ లేదు. ఆయన మిమ్మును రమ్మన్నట్టు యెవరో చెప్పినారు. (మరి+ఏమి.) 648.

వె. యెందుకోసమో, అది యేమయినా (మీకు) తెలుసునా? (*c*).

బా. వారి గ్రామములోనుంచి కరణాలు మీకు ఉత్తరము వ్రాసిన-

ట్టున్ను, ఆ ఉత్తరము మీకు అందినట్టున్ను, ఆయనకు తెలిసి-
నది. అందువల్ల పిలిచినట్టు నాకు తోస్తుంది. 647.

వె. వారి గ్రామములోనుంచి నా దగ్గిరికి ఉత్తరము రాలేదే. వచ్చి-
నట్టు, యెవరు చెప్పినారు? 647.

బా. అవును. (321.). నేను కూడా రానట్టే విన్నాను గాని (647.), వచ్చినట్టు ఆయనతో యెవరు చెప్పినారో, తెలియు లేదు. 612.

వె. మీరు పిలిచినది యెందుకు? ఇందుకేనా? 301.

బా. అవును.

వె. అయితే నాకు సెలవు ఇస్తారా? వెళ్లి వస్తాను.

బా. యెక్కడికి వెళ్లుతారు? ఆయన ఇంటికేనా? 301.

వె. అవును.

బా. అయితే వేగిరముగా వెళ్లి రండి.

NOTES (*a*) అని has here its full participial meaning. Lit. *Saying (to my-self)—'let us go and see him'—I went.* (See 651.) (*b*) రావడము is idiomatically used, where వచ్చినారు would be more common. Lit. *When (was) your coming from there?* (*c*) యెందుకోసమో is equivalent to యెందుకోసము రమ్మన్నారో.

## EXERCISE LX

Before reading this exercise, learn to the end of para 653 of the Grammar. In this conversation ఇ represents an English Gentleman, ము a Hindu Munshi, and రా a native servant, named Ramaswami.

ఇ. మునిషీగారూ! నిన్నటి దినము మీరు రాలేదు. యెందుచేత? నేను రమ్మని కబురు కూడా పంపించినానే! (*Cud.* పంపి-నానే.) 644.

ము. నిన్నటి దినము మీరు కబురు పంపిస్తారేమో అని (651.) యెక్కడికీ వెళ్లకుండా (505.) ఇంట్లోనే కనిపెట్టుకొని ఉంటిని. యెవరున్ను రాలేదు. మీరు యెవరిని పంపించినారు?

ఇ. రామస్వామిని పంపించినాను. అతను అక్కడికి రాలేదా?
ము. వస్తే, అతడు నన్ను చూడకుండానే వస్తాడా? 566. 505.

ఇ. యేమో (*a*), పిలిచి అడుగుతాను. రామస్వామీ! ఇట్లా రా?
రా. అయ్యా, ఇదుగో వస్తూ ఉన్నాను.
ఇ. నిన్నటి దినము నేను మునిషీగారి ఇంటికి వెళ్లుమని చెప్పినానే. వెళ్లినావా? 640.
రా. ప్రొద్దెక్కినదని వెళ్లలేదండి. 651. (ప్రొద్దు+ఎక్కినది+అని.)
ఇ. వెళ్లలేదని నాతో యెందుకు చెప్పలేదు?
రా. తమరు కోపపడుతారేమో అని జడిసినానండి. 652.
ఇ. ఈ పర్యాయము మునలివాడవని క్షమిస్తాను గాని (651.). ఇం-కొక పర్యాయము ఈలాగు చేస్తే, నిన్ను పనిలోనుంచి తీసివే-స్తాను. 566. 339.
రా. ఇకమీదట ఆలాగు చేయనండి.
ఇ. పిచ్చివాడవు. (398.) ఇప్పుడు మాత్రము యెందుకు ఆలాగు చేసినావు? చెప్పిన పని చేసి, యజమానుని దగ్గిర మంచివాడని పేరు పొందడము కష్టము గాని, చెడ్డవాడని పేరు పొందడానికి యెంత సేపు పట్టును? (650.). ఇకమీదనైనా జాగ్రతగా ఉండు.
రా. బుద్ధి వచ్చినదండి. ఇకమీదట యెప్పుడున్ను ఆలాగు చేయను.
ఇ. మంచిది వెళ్లు.

ఇ. రాఘవాచార్యులుగారు ఊళ్లో ఉన్నారా? (*Cud.* ఊరిలో.) (*a.*)
ము. ఆయన ఊళ్లోనే ఉన్నారండి (*b*). ఈ మధ్య కూడా తమ దగ్గిరికి రావలెనని అనేక పర్యాయములు ప్రయత్నము చేసినారు. యెందుచేతనో రాలేదు. 653.

ఇ. యేమో! నేను కూడా ఆయన వస్తారని (651.) అనేక పర్యాయములు యెదురు చూస్తూ ఉంటిని (448.). ఇది వరకు రాలేదు.

ము. ఇంకోక ఆయన కూడా తమ దర్శనము చేయవలెనని మిక్కిలి కోరుతున్నారు. నాతో కూడా అనేక పర్యాయములు చెప్పినారు. ఆయనను మీరు యెరుగుదురా? 653.

ఇ. నేనెరుగను. యెవరు ఆయన? (నేను+ఎరుగను.)

ము. కృష్ణమాచార్యులగారని ఒక వైష్ణవుడు. 649. (*c*).

ఇ. ఆయన యేమేమి చదువుకొన్నారు? (యేమి+ఏమి 199.)

ము. మాలో తర్కమని వ్యాకరణమని మీమాంసమని వేదాంతమని నాలుగు శాస్త్రములు ఉన్నవి (649). ఈ నాలుగు శాస్త్రములున్ను సంపూర్ణముగా చదువుకొన్నారు.

ఇ. ఇంకా యేమేమి చదువుకొన్నారు? 199.

ము. ఆయనకు ఒకటి తెలుసును, ఒకటి తెలియదు, అని లేదు (*d*). అన్నీ ఆయనకు తెలుసును.

ఇ. అట్లాగా! అయితే పిలుచుకొని రండి. చూతాము.

NOTES (*a*). Here the servant leaves, and ఇ addresses ము. (*b*) In the Northern Circars ఆయన is often followed by a verb in the plural. In the Cuddapa district it is usually followed by a verb in the singular. (*c*) *A Vishnavite, namely, Krishnamacharyulu* అనే (*named*) para 654 is a more common construction. (*d*) అని is here used idiomatically with లేదు. Some such words as చెప్పడానకు వీలు appear to be understood. Lit. ***He knows one thing he does not know another thus it is not***. i. e. *It is impossible to say he knows one thing and does not know another*. i. e. *He knows everything*.

## EXERCISE LXI

BEFORE reading this exercise, read to the end of para 656 of the Grammar.

కంచి అనే పట్టణములో వెంకటాచార్యులనే విద్వాంసుడు కలడు (654. 432.). ఆయన చాలా మంది చిన్నవాండ్లకు చదువు చెప్పుతూ

ఇ. రామస్వామిని పంపించినాను. అతను అక్కడికి రాలేదా?
ము. వస్తే, అతడు నన్ను చూడకుండానే వస్తాడా? 566. 505.

ఇ. యేమో (*a*), పిలిచి అడుగుతాను. రామస్వామీ! ఇట్లా రా?
రా. అయ్యా, ఇదుగో వస్తూ ఉన్నాను.
ఇ. నిన్నటి దినము నేను మునిషీగారి ఇంటికి వెళ్లుమని చెప్పినానే. వెళ్లినావా? 640.
రా. ప్రొద్దెక్కినదని వెళ్లలేదండి. 651. (ప్రొద్దు+ఎక్కినది+అని.)
ఇ. వెళ్లలేదని నాతో యెందుకు చెప్పలేదు?
రా. తమరు కోపపడుతారేమో అని జడిసినానండి. 652.
ఇ. ఈ పర్యాయము ముసలివాడవని క్షమిస్తాను గాని (651.). ఇంకొక పర్యాయము ఈలాగు చేస్తే, నిన్ను పనిలోనుంచి తీసివేస్తాను. 566. 339.
రా. ఇకమీదట ఆలాగు చేయనండి.
ఇ. పిచ్చివాడవు. (398.) ఇప్పుడు మాత్రము యెందుకు ఆలాగు చేసినావు? చెప్పిన పని చేసి, యజమానుని దగ్గిర మంచివాడని పేరు పొందడము కష్టము గాని, చెడ్డవాడని పేరు పొందడానికి యెంత సేపు పట్టును? (650.). ఇకమీదనైనా జాగ్రతగా ఉండు.
రా. బుద్ధి వచ్చినదండి. ఇకమీదట యెప్పుడున్ను ఆలాగు చేయను.
ఇ. మంచిది వెళ్లు.

ఇ. రాఘవాచార్యులుగారు ఊళ్లో ఉన్నారా? (*Cud.* ఊరిలో.) (*a.*)
ము. ఆయన ఊళ్లోనే ఉన్నారండి (*b*). ఈ మధ్య కూడా తమ దగ్గిరికి రావలెనని అనేక పర్యాయములు ప్రయత్నము చేసినారు. యెందుచేతనో రాలేదు. 653.

ఇ. యేమో! నేను కూడా ఆయన వస్తారని (651.) అనేక పర్యా-యములు యెదురు చూస్తూ ఉంటిని (448.). ఇది వరకు రాలేదు.

ము. ఇంకొక ఆయన కూడా తమ దర్శనము చేయవలెనని మిక్కిలి కోరుతున్నారు. నాతో కూడా అనేక పర్యాయములు చెప్పి-నారు. ఆయనను మీరు యెరుగుదురా? 653.

ఇ. నేనెరుగను. యెవరు ఆయన? (నేను+ఎరుగను.)

ము. కృష్ణమాచార్యులగారని ఒక వైష్ణవుడు. 649. (*c*).

ఇ. ఆయన యేమేమి చదువుకొన్నారు? (యేమి+ఏమి 199.)

ము. మాలో తర్కమని వ్యాకరణమని మీమాంసమని వేదాంత-మని నాలుగు శాస్త్రములు ఉన్నవి (649). ఈ నాలుగు శాస్త్రము-లున్ను సంపూర్ణముగా చదువుకొన్నారు.

ఇ. ఇంకా యేమేమి చదువుకొన్నారు? 199.

ము. ఆయనకు ఒకటి తెలుసును, ఒకటి తెలియదు, అని లేదు (*d*). అన్నీ ఆయనకు తెలుసును.

ఇ. అట్లాగా! అయితే పిలుచుకొని రండి. చూతాము.

NOTES (*a*). Here the servant leaves. and ఇ addresses ము. (*b*) In the Northern Circars ఆయన is often followed by a verb in the plural. In the Cuddapa district it is usually followed by a verb in the singular. (*c*) *A Vishnavite, namely, Krishnamacharyulu* అనే (*named*) para 654 is a more common construction. (*d*) అని is here used idiomatically with లేదు. Some such words as చెప్పడానకు వీలు appear to be understood. Lit. ***He knows one thing he does not know another thus it is not***. i. e. ***It is impossible to say he knows one thing and does not know another***. i. e. ***He knows everything***.

## EXERCISE LXI

BEFORE reading this exercise, read to the end of para 656 of the Grammar.

కంచి అనే పట్టణములో వెంకటాచార్యులనే విద్వాంసుడు కలడు (654. 432.). ఆయన చాలా మంది చిన్నవాండ్లకు చదువు చెప్పుతూ

(192. 488. 495.), అందువల్ల జీవనము చేస్తూ ఉండును (308.). ఒక నాడు ఆయన వద్దికి ఒక చిన్నవాడు వచ్చి (324. 494.),—అయ్యా నాకు విద్య నేర్చుకోవలెను అనే ఆశ చాలా ఉన్నది గనుక (454 (655.), తమరు విద్య నేర్పవలెనని ప్రార్థించెను. (454. 653.). ఆయన— ఆ బాలుని బుద్ధి చూతామని (651),—ఒరే! దేవుడు యెక్కడ ఉన్నాడు?—అని అడిగెను (620.). అంతట ఆ చిన్నవాడు—దేవుడు లేని చోటు తమరు ముందుగా సెలవు ఇస్తే (166. 181. 566.) ఆవల నేను మనవి చేసుకొంటానని చెప్పెను. ఆ విద్వాంసుడు ఈ చిన్నవాని మాట విని—వీడు బహు బుద్ధిమంతుడనుకొని *(a)* *(383,)*. వాడు కోరినట్టు వానికి చక్కగా విద్య నేర్పెను గనుక (208. 597.), *(b)* బుద్ధిమంతులయినవారికి చిన్నప్పటినుంచి యుక్తులు తోస్తూ ఉం-డును. (158. 163. 209. 441. 446.)

NOTES *(a)*. See note on exercise li.

## EXERCISE LXII

BEFORE reading this exercise, learn to the end of para 658 of the Grammar. In this conversation ఇ represents an Englishman, and హి a Hindu.

ఇ. ఈ దేశములో అందరున్ను జోడు మహాళ్లు వేసుకోకూడదని విన్నాను. వాస్తవమేనా? 455. 616. 301. (కూడదు+అని.)

హి. వాస్తవమే గాని, కొందరు మాత్రము వేసుకోవచ్చునండి.

ఇ. యెవరు వేసుకోవచ్చునో? యెవరు వేసుకోకూడదో, చెప్పండి. 453. 455. 612.

హి. జమీందారులున్ను మాలో గురువులయినవారున్ను వేసుకో-వచ్చును.

ఇ. వీరు వేసుకోవచ్చుననిన్ని, వీరు వేసుకోకూడదనిన్ని, మీ శాస్త్ర-ములో ఉన్నదా! *(a)*. 616. 623.

హి. ఇటువంటి సంగతులు ఆయా దేశపు మామూళ్లేగాని, శాస్త్ర సమ్మతములు కావు. 199. 383. (శాస్త్రము+సమ్మతము.)

ఇ. అయితే ఈ జోడు మహాళ్లు వేసుకోవడమనేది, వేసుకోక పోవ-డమనేది పెండ్లిండ్లోనా, ఉత్తప్పుడా? 658. 299, (2.)

హి. పెండ్లిండ్లో రెండు కాదండి. పన్నెండయినా సరే, వేసుకో-వచ్చును. ఉత్తప్పటి సంగతే నేను చెప్పడము. 453. 383.

ఇ. ఇప్పుడున్ను అదే ప్రకారముగా జరుగుతున్నదా?

హి. అయితే యెవరున్ను వేసుకోవడము లేదు గాని *(360.)*, ఇది ఇంగ్లీషువారి ధర్మప్రభుత్వము *గనుక (383.)*, ఇష్టమున్నవారం-దరున్ను, సొమ్ము ఉన్నట్టయితే (568), వేసుకోవచ్చును. 453. (ఇష్టము+ఉన్న వారు+అందరు. 540.).

NOTES (*a*) The word బ్రాహ్మణుడు is understood. *Is it (written) in your Shastrums that these may use them, and those may not?*

## EXERCISE LXIII

BEFORE reading this exercise, learn to the end of chapter XVI of the Grammar.

ధారాపురమనే గ్రామములో ఒక బ్రాహ్మణుడు కలడు (654. 432.). ఒకనాడు అతడు పువ్వులున్ను పండ్లున్ను కోసుక రావలెనని అడవికి పోగా (653. 599. (2) (*i*)), అక్కడికి ఒక పులి వచ్చినది. అతడు ఆ పులిని చూచి, భయపడి, పరుగెత్తగా (599. (2) (*i*)), పులి అతణ్ని తరిమి, పట్టుకొనెను. (494.). అప్పుడు ఆ బ్రాహ్మణుడు పులితో చెప్పి-నది యేమంటే (660.)—నీవు నాయందు దయ ఉంచి, మూడు రోజుల-మట్టుకు నన్ను చంపక, వదలిపెట్టితే (565.), నేను ఇంటికి పోయి, నా పనులు అన్నీ చక్కబెట్టుకొని, మా బంధువులనందరిని చూచి, వారివద్ద సెలవు పుచ్చుకొని, వస్తాననగా (*a*)—నీవు రాకపోతే (567.), నేనేమి చేసేది? (*b*) అని పులి అడిగెను (620. 629.). నిజము-

